# పత్రికా ప్రకటన

18.01.2021

ద్రావిడ విశ్వవిద్యాలయంలో నందమూరి తారకరామారావు గారి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు. సోమవారం వర్శిటీ ప్రాంగణంలోని ఎన్టిఆర్ విగ్రహానికి వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీలలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు మాట్లాడుతూ... నందమూరి తారకరామారావు గారు బి.ఎ విద్యనభ్యసించిన తరువాత కొద్ది రోజులు ప్రభుత్వ ఉద్యోగము చేసిన తరువాత సినిమా రంగంలోకి అడుగు పెట్టారని తెలిపారు. ఎన్నో పౌరాణిక చలన చిత్రాల్లో నటించి ఆయా పాత్రలకు వన్నె తెచ్చారన్నారు. ఆయన నటించిన సినిమాల్లో నర్తనశాల, మాయాబజార్, దానవీరశూరకర్ణ, గుండమ్మ కథ, ఇలా చెప్పుకుంటూపోతే ప్రతి సినిమా ప్రతి పాత్ర చిరకాలం గుర్తుండిపోయేదన్నారు. ఎంతో పట్టుదల, క్రమశిక్షణతో సినిమా రంగంలోకి అడుగుపెట్టి దానిలో పూర్తిస్థాయి ఆధిపత్యాన్ని సాధించారన్నారు. తరువాత కాలంలో సినిమా రంగంలో నుంచి రాజకీయ రంగంలోకి వచ్చి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారని అన్నారు.

ద్రావిడ భాషలకు ఒక పరిశోధన కేంద్రం కావాలని పెద్దలు ప్రస్తావించగా.. ఒక విశ్వవిద్యాలయాన్నే స్థాపించండి అనడంతో ద్రావిడ విశ్వవిద్యాలయానికి అంకురార్పణ జరిగిందన్నారు. ఈ రోజు ద్రావిడ విశ్వవిద్యాలయంలోని ప్రతి ఉద్యోగి తమ వంతు కృషి చేసి ఈ విశ్వవిద్యాలయాన్ని ఉన్నత స్థితికి చేర్చాలని కోరారు.

అనంతరం వర్శిటీ బోధన, బోధనేతర సిబ్బంది ఎన్టిఆర్ వర్ధంతి సందర్భంగా రెండు నిముషాల పాటు మౌనం పాటించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీల, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్రీనివాస్ కుమార్, పీఠాధిపతులు, శాఖాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**





